www.navatelangana.com
నవతెలంగాణ
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
ఆదివారం 07 మే 2023

'గౌడ కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోంది'

నవతెలంగాణ-జన్నారం



రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులను విస్మరిస్తోందని ఆదిలాబాద్ మాజీ ఎంపీ బీజేపీ నాయకుడు రాథోడ్ రమేష్ అన్నారు. శనివారం మండలంలోని ఇంధన్‌పల్లి గ్రామంలో గౌడ కులస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తే గౌడ కులస్తులకు, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. గౌడ కులస్తులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. అనంతరం ఎందంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోలి చందు, ఎంపీటీసీ కొంతం శంకరయ్య నాయకులు మధుసూదన్ రావు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట శనివారం ఐకేపి వీఓఏల నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముంజం ఆనంద్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.పది లక్షలు సాధరణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించి గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో లత, పి వనిత, వికిత, అంకన్న, కళ్యాణి, రజిత, రాజ్యలక్ష్మి, సౌందర్య, మమత, కళ్యాణి, అంజలి, శ్రీనివాస్, పెంటన్న, గణేష్, రామచందర్, తిరుపతి, చిన్నన్న, మోహన్, భీంరావు, శంకర్ పాల్గొన్నారు.

విత్తన దుకానాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-చింతలమానపల్లి

మండలంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను శనివారం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో డీలర్లు అందరూ రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. డీలర్లు అందరూ స్టాక్ రిజిస్టర్స్, బిల్ బుక్స్ సంతకాం చేసి షాప్‌లో ఉన్న విత్తనాలు, ఎరువులు అందరికి కనిపించే విధంగా, స్టాక్ బోర్డుపై రైతుల కనిపించే విధంగా రాసి ఉంచాలన్నారు. డీలర్లు రైతులకు గ్లైసిల్ విత్తనాలు, గ్లైఫోసేట్ పిచికారి మందులు, విక్రయాలు చేయకూడదని హెచ్చరించారు. గ్లైసిల్ విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే వ్యవసాయశాఖకు కాని పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. రైతులకు బిల్లు తప్పకుండా ఇవ్వాలన్నారు. లైసెన్స్ అందరికి కనిపించే విధంగా ఉంచాలని అన్నారు. రైతులు అందరూ విత్తనాల తీసుకొనే సమయంలో డీలర్లు ఇచ్చిన చిట్టి జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. విత్తన వ్యాపారుల వద్ద ఉన్న లైసెన్స్ సరిగ్గా ఉందా లేదో చూసుకొని, రెన్యువల్ చేసుకోవాలి, రైతులు వేసవి దుక్కులు చేసుకోని, సీజన్‌కి కావలసిన విత్తనాలు, ఎరువుల విషయంలో ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

హాస్టల్ తండాలో మంచినీటి సమస్యను తీర్చాలి



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని గిరిజన గ్రామమైన ఆస్టల్ తండాలో, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని శనివారం ఆ గ్రామ మహిళలు రోడ్డు ఎక్కారు. గత వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడంలేదని మహిళలు ఆందోళన దిగారు. తాగడానికి మంచినీరు లేక, గ్రామస్తులు తల్లడిల్లుతున్నారని అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని మహిళలు వాపోతున్నారు. ఈ తాండా నుంచి పక్కా తాండాకు వెళ్లి నీరు తెచ్చుకొనే సమయంలో భుఖ్య కమలాబాయిని వీధి కుక్కలు కరిచాయని, గ్రామ మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో నీటి సమస్య జటిలంగా ఉందని సమస్యను తీర్చాలని గ్రామ మహిళలు కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-సారంగాపూర్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జామ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్పార్కిల్స్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాలకు డీఈఓ రవీందర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ గీతం వందేమాతరంతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో నైపుణ్యతకు కారణ మవుతాయని భవిష్యత్‌లో మంచి లక్ష్యాలను సాధించడానికి ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ వేసవి శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రిన్సిపాల్ రమా కల్యాణితో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు బోజన్న, కడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, విద్యార్థుల తల్లదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల్లో మొరం తవ్వకాలు జరుపొద్దు

నవతెలంగాణ-తలమడుగు

అసైన్డ్ భూముల్లో మొరం తవ్వకాలు జరుపొద్దని తహసీల్దార్ వనజరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పేదలకు ప్రభుత్వం భూమిలేని నిరు పేదలకు అసైన్డ్ చేసిందని తెలిపారు. వ్యవసాయానికి కేటాయించిన ప్రభుత్వ భూములు, వ్యవసాయానికి కాకుండా కొందరు పట్టేదారులు వ్యవసాయేతరంగా వినియోగిస్తున్నారని తెలిపారు. మొరం తవ్వకాలకు కొందరు వ్యక్తుల నిర్వహిస్తునట్లు విచారణలో తేలిందని తెలియజేశారు. ఈ విషయంపైన వారికి నోటీసులు జారీ చేసి ఆ ప్రభుత్వ అసైన్డ్ భూములను గవర్నమెంట్ కస్టడీలోకి తీసుకొని తగు చర్యల నిమిత్తం వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇక నుంచి అసైన్డ్ భూములను వ్యవసాయేతర కార్యకలాపాలకు ఇస్తే అటువంటి భూములను పై అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాదీన పర్చుకుంటుందని మండల తహసీల్దార్ తెలిపారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-జన్నారం



గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికుల పెండిగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు గట్టు రాయమల్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో పారిశుధ్య కార్మికుల నిరావాదిక సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పీఎఫ్ పీఎస్ఐ కల్పించాలన్నారు. పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షల వరకు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలలో కార్మికుడు మరణించినట్లయితే వారికి ఆ కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చి భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 51 జీఓ నెంబర్ రద్దు చేయాలన్నారు. సమస్యను పరిష్కరించేంత వరకు ఈ నిరావధిక సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అయ్యోరు రాజు, ఉపాధ్యక్షులు దోమల్ల సుధాకర్, కోశాధికారి లక్ష్మణాచారి, సలహాదారులు మామూల రవి, కాంతన్న మల్లేశంకర్ పాల్గొన్నారు. మల్టీపర్పస్ వర్కర్ల సమ్మె శిబిరాన్ని సందర్శించిన రిటైర్డ్ కలెక్టర్ శర్మన్. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు రెండు రోజులుగా చేస్తున్న నిరావధిక సమ్మెకు రిటైర్డ్ కలెక్టర్ శర్మన్ నాయక్, మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

భూ, ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రత్యే ప్రజావాణి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని భూ సమస్యలపై ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనట్టు ఆసిఫాబాద్ కలెక్టర్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చొరువతో మండలంలోని బాబాపూర్ ఆశ్రమ పాఠశాలలో విలేజ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని, చింతలమానేపల్లి మండలంలోని బాబాపూర్, రనవెల్లి, లంబాడీహెట్టి, గంగాపూర్ తదితర గ్రామాల ప్రజలు పాల్గొని 169 దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. భూ విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, పేరు తప్పుగా పడడం, కొత్త పట్టా పాసు పుస్తకాలు రాకపోవడం, ఆన్‌లైన్‌లో భూ విస్తీర్ణం చూపక పోవడంతో పాటు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని వివిధ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రాజేశ్వర్, ఎంపీపీ డుబ్బుల నానయ్యా, బసర్కార్ విశ్వనాథ్, జడ్పీటీసీ డుబ్బుల శ్రీదేవి, తహసీల్దార్ మస్కురాలి, ఎంపీడీఓ మహేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమిస్తాం

- టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రిలే దీక్ష
- మద్దతు తెలిపిన వివిధ సంఘాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసే వరకు పోరాటం ఆపేది లేదని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గణపురం మహేశ్, రాజశేఖర్‌లు పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం నిర్వహించిన రిలే నిరాహారదీక్ష జాతీయ కౌన్సిల్ సభ్యులు సురేందర్ రావ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సతీష్‌ల ఆధ్వర్యంలో చేపట్టి అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్‌తో వివిధ రకాల నిరసనలు ఇప్పటివరకు తెలిపామన్నారు. దీనిలో భాగంగా గతంలో జర్నలిస్టుల సంతకాల సేకరణ తోపాటు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వ నుంచి స్పందన లేకపోవడంతో రిలే దీక్ష చేపట్టినట్లు వివరించారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడంతో పాటు ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు ఇండ్లు మంజూరయ్యే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి జర్నలిస్టులు పనిచేస్తున్నారని ప్రభుత్వం గుర్తించి సమస్యలు పరిష్కరించాలని, ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్నారు. గృహలక్ష్మి పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జర్నలిస్టు బందు ఏర్పాటు చేయాలన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షకు టీయుడబ్ల్యూజే ఐజేయు నాయకులు వేణుగోపాల్, అడప సతీష్, బిక్కాజి ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిప్ప సురేష్, సభ్యులు శ్రీనివాస్, నితీష్, రమేష్, సంతోష్‌లు, పంచాయతీ సెక్రెటరీ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు కృష్ణమోహన్‌గౌడ్, మార్క విష్ణుగౌడ్, ఎం.రవి, బాలాజీ, జయంత్, ధనుంజయ్, ప్రకాష్, జానకిరామ్, నాగేందర్, దుర్గం రవీందర్, రాజేష్, భీమ్ రావు, లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తు జేపీఎస్‌ల నిరసన



నవతెలంగాణ-జన్నారం

తమ సమస్యలను పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో శనివారం శ్రమదానం చేసి నిరసన తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా పనిచేయించుకొని శిక్షణ కాలం పూర్తయిన తర్వాత రెగ్యులర్ చేయకుండా, ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల బెనిఫిట్స్ అందజేయాలని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సరిత లావణ్య అజాజ్, శ్రీకాంత్ ప్రసాద్, శ్రీనాథ్, ఇస్లావత్ కరుణ, హనుమండ్ల రాకేష్ చంద్రమౌళి, చొప్పదండి సాగర్, మధు కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో రైతుల జీవితాలలో వెలుగులు

నవతెలంగాణ-కోటపల్లి



కాంగ్రెస్‌తోనే రైతుల జీవితాల్లో వెలుగు నిండుతాయని పీసీసీ సభ్యుడు సూకల రమేష్ అన్నారు. మండలంలోని సూపాక గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ ఆడపడుచులకు బొట్టు పెట్టి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని దీవెనర్తి తీసుకుంటూ గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. సాధించుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు నియామకాల, మాట ఉత్త మాటగానే మిగిలిపోయి టీఆర్ఎస్ నాయకుల జేబులను నింపుకోవడానికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామా అనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని అన్నారు. రైతు రాజ్యం కోసం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి రైతుల జీవితాలలో వెలుగులు నింపిందని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రైతు రుణమాఫీ చేస్తానని 9 సంవత్సరాలు గడిచిన ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదు అంటే రైతుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో తమ వంతు సహాయంగా ఓటును కాంగ్రెస్‌కి వేసి చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరేల చేసి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూపాక ప్రజానీకాన్ని కోరారు. కార్యక్రమంలో బొల్లావెని రాజబాపు, మెకర్తి రాజన్న, పడాల మధుకర్ గౌడ్, జనగామ తిరుపతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొబ్బల సంపత్, దుర్గం కిష్టయ్య, చెన్నూర్ తిరుపతి, ములుకల సతీష్, రెవెళ్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

జాబ్‌కార్డు కల్గిన ప్రతి కూలికి పని కల్పించాలి



నవతెలంగాణ-కుభీర్

జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి 100రోజుల పాటు పని కల్పించి, వారిని ఆదుకోవాలని డీఆర్డీఓ విజయలక్ష్మి అన్నారు. శనివారం కుభీర్ మండలంలోని రంజిని గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ మాట్లాడుతూ గ్రామంలో పని చేస్తున్న కూలీలకు పనికి తగ్గట్టుగా కూలి డబ్బులు జమ చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి 100 రోజుల పాటు పని కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు. దీంతో గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో కూడా ఎలాంటి పనులు జరిగితే రైతులకు, కూలీలకు పని చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు వ్యవసాయ క్షేత్రంలో లెవలింగ్, ఎస్టీటీ ఇతర పనులను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ గంగాధర్, ఎపీఓ హరిలాల్, పిల్డ్ అసిస్టెంట్ దిలీప్, గ్రామ సర్పంచ్ రంగారావు, కూలీలు ఉన్నారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

గ్రామాలలో మొక్కలు పెంచుతున్న నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని ఫోన్కాల్ గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించారు. వచ్చే హరితహారానికల్లా మొక్కలను సిద్ధం చేయాలని కార్యదర్శి, సర్పంచులకు సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో సమ్మె చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల శిబిరాన్ని సందర్శించి సోమవారం లోపు సమ్మెను విరమించాలని అన్నారు. సోమవారం వరకు సమ్మెను విరమించకపోతే చర్యలు తప్పమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ రాణి, పీఓ రమేష్, ఫోన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఈఓ రాహుల్, ఈజీఎస్ ఏపీఓ రవీందర్ పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కౌటాల

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేసవికాల శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ సర్పంచ్ వొజ్జెల మౌనీష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవికాలంలో శిక్షణ కేంద్రంలో ప్రతి ఒక్కరిని ఒక గంట పాటు చదివించడం, నేర్పడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నస్రుల్లాఖాన్, ఎంపీఓ మౌనిక, ఏపీఎం వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వార సంత సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో శనివారం కేసీఆర్ సేవాదళం అధ్యక్షుడు ఉబేద్ బిన్ యహియా(తారిక్) ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార సంత సందర్భంగా జిల్లా కేంద్రానికి వివిధ మండలాల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి అంబలి పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి కాలంలో ఎండ విపరీతంగా పెరిగిన నేపథ్యంలో అంబలి ప్రజల యొక్క దాహార్తిని తీరుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముభారక్, ఇర్ఫాన్ బిన్ ఇమాధ్, అఫ్రోజ్, అబ్దుల్లా, ముత్తు పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని సదాశివ్‌పేట గ్రామ సమీపంలోని భీమన్న ఆలయంలో ఆలయ అర్చకులు అంబేద శంకరయ్య, లింగయ్య ఆధ్వర్యంలో నేడు భీమన్న దేవుడి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో హోమం, పూర్ణాహుతి, పుణ్య ఆవాసనం, గణపతి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌటాల, సదాశివ్‌పేట, తలోడి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. ఆదివారం ఉదయం 5 గంటలకు భీమన్న దేవుడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉన్నందునం ఉంటుదని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అర్చకులు కోరారు.

బాలల సంరక్షణ హక్కులు, చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బాలల సంరక్షణ కోసం అనేక హక్కులు, చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలలకు ఉన్న హక్కులు, చట్టాలపై వారికి వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 1098 జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు భూమన్న, ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, సభ్యులు హన్మాండ్లు, శ్రీధర్, శిక్షకులు పడకంటి చందు, పూర్ణచందర్, అశ్విని రావ్, కిరణ్మయి పాల్గొన్నారు.



బాసర ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

నవతెలంగాణ- బాసర



సరస్వతీ దేవి అమ్మవారిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి కుటుంబ సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు, అర్చకులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవిచే ఆలయ అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి, హారతినిచ్చి ఆశీర్వదించారు. వీరికి ఆలయ అధికారులు అర్చకులు పట్టు వస్త్రాలు అమ్మవారి ప్రసాదం అందజేశారు. వీరి వెంట బైంసా కోర్టు ఇంచార్జి జడ్జి జతిన్ సింగ్, బైంసా ఏఎస్పి కాంతిలాల్ పాటిల్, బైంసా ఆర్డీఓ రవికుమార్, ఆలయ ఈఓ విజయరామారావు, సిబ్బంది ఉన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్

ఆదివారం 07 మే 2023

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- ఖానాపూర్ రూరల్



పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కల్లకుంట్ల వినోద్ రావు రెండోసారి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులవడంతో ఆయనను స్థానికులు ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జుతో పాటు వివిధ పార్టీల నాయకులు, సంఘాల సభ్యులు, మీడియా సభ్యులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వినోద్‌రావు మాట్లాడారు. స్థానికంగా ఈ పదవి రెండోసారి రావడం ఆనందంగా ఉందని, ఈ పదవి కాలం మూడు సంవత్సరాల పాటు ఉంటుందని అన్నారు.

వీర జవాన్ అనిల్ మృతికి సంతాపం

నవతెలంగాణ- నిర్మల్

వీర జవాన్ అనిల్ మృతికి సంతాపం తెలుపుతున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొమ్మెన సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన వీర ఆర్మీజవాన్ పి.అనిల్, జమ్మూకాశ్మీర్ హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. అనిల్ మృతికి సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. జవాన్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

నియోజకవర్గ ప్రజల వెన్నంటే ఉంటా



నవతెలంగాణ- ఖానాపూర్ రూరల్

నియోజకవర్గ ప్రజల వెన్నంటి ఉంటానని, వారి కష్టాల్లో పాలు పంచుకుంటానని పెంబి జడ్పీటీసీ బుక్య జానుభాయి అన్నారు. శనివారం మండలంలోని ఇక్బాల్‌పూర్ గ్రామ పొలిమేరలో ఉపాధి హామీ కూలీలను కలిసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సంవత్సరంలో వంద రోజులు పని కల్పిస్తుందన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఖాతాలో వారం వారం కూలీ డబ్బులు జమ అవుతున్నాయా లేదా అనేది చూసుకోవాలని తెలిపారు. జమకాని పక్షంలో ఉన్నతాధికారులతో మాట్లాడి జమ అయ్యేలా చూస్తానన్నారు. అలాగే రోజువారి కార్యక్రమంలో భాగంగా ఆమె ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పొట్లాలను అందజేశారు. ఆమె వెంట బిజెపి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనివారం బెల్లూరి, అనుకుంట, రాంపూర్ కాలనీవాసులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శివరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 నుంచి 10 వరకు సాయంత్రం ఐదు గంటల్లోపు అదిలాబాద్ గ్రామీణ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలు డబుల్ బెడ్ రూమ్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం



నవతెలంగాణ-తాంసి

పొన్నారి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం రోజున బాలల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశాన్ని డీసీపీఓ రాజేంద్రప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో బాల్య వివాహాలు నివారణకు కృషి చేయాలన్నారు. బడి బయట పిల్లలు పిల్లలపై వివక్ష, బేటీ బచావో- బేటి పడావో అనే అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే అత్యవసర సమయాల్లో 1098కి సమాచారం ఇవ్వాలని అన్నారు. బాలల పరిరక్షణ కమిటీ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించారు. బాలికలు పలు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, పంచాయతీ కార్యదర్శి బండివిజయ్ కుమార్, చైల్డ్ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వామి, ఉప సర్పంచ్ అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆహ్వానించిన ఎంపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



రాజకీయంగా ఎప్పుడు ఒక్కరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకునే ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు లు ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఎంపీ సోయం తన కుమారుని వివాహ వేడుక ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించేందుకు శనివారం ఎమ్మెల్యే బాపురావు ఇంటికి వెళ్లారు. దీంతో ఎమ్మెల్యే బాపురావు తన నివాసంలోకి ఎంపీని మర్యాద పూర్వకంగా ఆహ్వానించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఆతర్వాత ఎంపీ పెళ్లి ఆహ్వాన పత్రికను అందించిన తమ కొడుకు వివాహ వేడుకకు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

సత్ప్రవర్తనతోనే మానవ జన్మకు సార్థకత

నవతెలంగాణ - తాంసి

మండల కేంద్రం శాంతి హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో పల్లకి ఊరేగింపు, హనుమాన్ శోభాయాత్ర శనివారం నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయం నుండి బయల్దేరిన శోభాయాత్ర గ్రామంలోని అంబేద్కర్ చౌక్ మీదుగా అభయాంజనేయ ఆలయం వరకు కొనసాగింది. వేదపండితులు జూకంటి సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం గ్రామ సర్పంచ్ స్వప్న రత్నప్రకాశ్ శోభాయాత్రను ప్రారంభించారు. గోపాలకృష్ణ మఠం పీఠాధిపతి యోగానందా సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరై శోభాయాత్ర లో పాల్గొన్నారు. బీజేపీ పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి చాకటి దశరథ్ శోభాయాత్రలో పాల్గొని భక్తులకు పండ్లను పంపిణీ చేశారు మహిళలు మంగళ హారతులతో శోభ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, అరుణ్, రామన్న యాదవ్, సంతోష్ రెడ్డి, గురుస్వాములు జీవన్‌రెడ్డి, కృష్ణ, మహాదేవ్, కిషన్, కార్తిక్, సంతోష్, అజయ్, బాలకిష్టు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి తెలంగాణ ఒక రోల్ మోడల్

- కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వంపై వివక్ష చూపిస్తోంది
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నవతెలంగాణ- నిర్మల్

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా చేయడానికి సీఎం కేసీఆర్ ఒక విజన్‌తో పని చేస్తున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం దివ్యాగార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాకముందు సాగు, తాగునీరు, కరెంటు లేక గోసపడ్డామని, పంటలు పండక, పండిన పంటను అమ్ముకోలేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక వ్యవసాయంలో ప్రగతి సాధించామన్నారు. ఎండాకాలం వస్తే చేతిపంపులు కొట్టి ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ పరిశుద్ధమైన నీటిని అందిస్తున్నామన్నారు. మహిళల ఓట్లు తప్ప కష్టాలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ మాత్రమే వారి కష్టాలను గుర్తించారని అన్నారు. కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు తీసుకొచ్చి, నేనున్నా అనే భరోసాను సీఎం కేసీఆర్ కల్పించారని అన్నారు. ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, చేపలు, గొర్రెలు, దళిత బంధు, ఆసరా పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని హితవుపలికారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రిపై ప్రజల ఆశీర్వాదం ఉందన్నారు. రాష్ట్రం ప్రభుత్వంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిస్తున్నదని, చిన్న రాష్ట్రం, కొత్తగా ఏర్పడిన తెలంగాణకు సహకరించాల్సింది పోయి ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. తొమ్మిది ఏళ్ల బీజేపీ పాలనలో రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించారని, మన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేంద్రం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదని కేంద్ర వైఖరిని తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వ పాలనలో రాష్ట్రంపై చిన్న చూపును చూపిస్తుందన్న విషయాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అంతకుముందు రాంనగర్ 16 వార్డు, కౌన్సిలర్ తారక వాణీ రఘువీర్ దంపతులు కాంగ్రెస్ పార్టీ వీడి తమ అనుచరులతో కలిసి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. మంత్రి వారందరికీ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, నాయకులు అల్లోల మురళీధర్ రెడ్డి, అల్లోల గౌతమ్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐకేపీ మండల సమాఖ్య సభ్యులకు ట్రాక్టర్ల పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మహిళల ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసేలా అనేక నూతన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్న సదుద్దేశంతోనే ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ సమావేశ మందిర ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జైనథ్, మావల, ఆదిలాబాద్ గ్రామీణ మండలాల ఐకేపీ మండల సమాఖ్య సభ్యులకు ట్రాక్టర్‌లను పంపిణీ చేశారు. కస్టమ్స్ హైరింగ్ పద్ధతిన ట్రాక్టర్లు అవసరమైన వారు వాటిని వినియోగించుకుని సమాఖ్యలకు అద్దె చెల్లించనున్నారు. ఇందుకు ఆయా మండల సమాఖ్యలు ఏడున్నర లక్షల రూపాయలను చెల్లించగా ప్రభుత్వం రెండున్నర లక్షల సబ్సిడీని అందించింది. ఈ నేపథ్యంలో ఆయా మండలాలకు కేటాయించిన ట్రాక్టర్లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సభ్యులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. మంచి లాభాలు గడించేలా కృషి చేయాలని సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ కస్టమ్ హైరింగ్ సెంటర్ల కోసం ఐకేపీ మండల సమాఖ్యలకు ఒక్కొక్క ట్రాక్టర్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాక్టర్‌లు అవసరమైన వారు వాటిని వినియోగించుకుని అద్దె చెల్లించాలని తద్వారా సమాఖ్యలకు ఆదాయం లభిస్తుందని అన్నారు. మహిళలు డబ్బులు పొదుపు చేస్తారన్న ఉద్దేశంతో మండల సమాఖ్యలకు ఈ బాధ్యతను అప్పగించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో మరిన్ని వ్యాపారాలు చేసే అవకాశం కల్పించనున్నామని వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు.

అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల చిట్టాను బయటపెట్టాలి

- దళితబంధులో అవినీతిని నిరసిస్తూ కండ్లకు గంతలతో నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల లిస్టు తన దగ్గర ఉందని ప్రకటించిన సీఎం కేసీఆర్ వెంటనే ఆ లిస్టును బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట కండ్లకు నల్ల గుడ్డలను కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ దళితబంధు పథకంలో అవినీతి, అక్రమాలు, కమిషన్లు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా సీఎం కేసీఆర్ దగ్గర ఉందని స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యే లిస్టును తక్షణమే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గవర్నర్ తక్షణమే అవినీతి పాల్పడ్డ ఎమ్మెల్యే లిస్టును సీఎం దగ్గర నుండి తెప్పించుకోవాలని అన్నారు. అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై సుమోటో కేసు నమోదు చేయాలని హైకోర్టును విజ్ఞప్తి చేశారు. దళితబంధులో కమిషన్ల పేరుతో డబ్బులు తీసుకున్న ఎమ్మెల్యే, ఆయన అనుచరులు తక్షణమే తిరిగి వారికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు



సదరు అంశంపై ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్లు పాలేపు గణేష్, బరుకుంట సుభాష్, ఉప్పులేటి శ్రీను, ఆరెపల్లి గణేష్, దుబ్బాక చందు, పసుల శ్రీకాంత్, జన్నారపు సాయి పాల్గొన్నారు.

ఆదివాసుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఆదివాసుల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని ఆదివాసీ భారత్ మహాసభ ఆల్ ఇండియా కోఆర్డినేటర్ సౌరా యాదవ్ అన్నారు. శనివారం హీరాపూర్‌లోని అమరవీరుల స్థూపాన్ని సందర్శించారు. ఆదివాసీ అమరవీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన తరువాత ఆదివాసుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుకుమా తదితర జిల్లాల్లో నివసించే గిరిజనులను అడవుల సంరక్షణ పేరిట వెళ్లగొడుతున్నరని పేర్కొన్నారు. అదిలాబాద్ జిల్లాల్లో సైతం గోండు, లంబాడీ తెగల మధ్య చిచ్చు పెడుతోందని ఆరోపించారు. దేశంలోని ఆదివాసులు నివసించే జార్ఖండ్, తెలంగాణ, బీహార్, చత్తిస్‌గడ్, మణిపూర్ తదితర రాష్ట్రాల్లో మతాల మధ్య చిచ్చు పెడుతోందని అడవి నుంచి దూరం చేస్తోందన్నారు స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు పూర్తయిన ఇంకను ఆదివాసులకు వైద్యం, తాగునీరు అందక, రోడ్డు సౌకర్యం, లేక అత్యవసర, వేళలో ప్రాణాలను కోల్పోతున్నారని ఆరోపించారు. ఆదివాసుల హక్కుల కోసం ఆదివాసీ భారత్ మహాసభ పోరాడుతూనే ఉంటుందన్నారు.దానిలో భాగంగా ఆదివారం నాడు ర్యాలీతో పాటు మహా సమ్మెళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నైతం యువరాజ్, భీమ్‌సేన్, రోహిత్, పరమేశ్వర్, అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజన్న పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమావేశం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

కేంద్రప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమావేశం శనివారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని ధన్మడికుంటలో నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రం నుండి రాష్ట్రానికి వచ్చే పథకాల గురించి వివరించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రైతులకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాడాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓడిస్తే బానిస పాలన నుండి విముక్తి పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేష్ కుమార్, మండల బీజేపీ అధ్యక్షులు పిసారి శైలేశ్వర్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు వలిగొండ మంగా, ఎఫ్ఎస్సీఎస్ డైరెక్టర్ రాజలింగం, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు రాజుల లక్ష్మి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మె రాజు, సమారాజేశ్వర్‌రెడ్డి, సంభోజరం పటేల్, ఉదిగిరి సాయి, పండరి, నవీన్‌రెడ్డి, ఉంగరాల రాజు, జిల్లా నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, గోపు రాకేష్, రాథోడ్ సందీప్, అఖిల్‌రెడ్డి, కోడె ముత్యం, అంగోత్ టికజీ, సంతోష్, నర్సింగ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన టీఎస్ఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష

- 849 మంది విద్యార్థులు గైర్హాజరు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీఎస్ఆర్‌జేసీ సెట్ - 2023 ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్ష కొనసాగింది. పరీక్ష కేంద్రాల వద్దకు గంట ముందుగానే విద్యార్థులు చేరుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4049 మంది మంది విద్యార్థులు హాజరుకావాల్సి 3200 విద్యార్థులు హాజరయ్యారు. 849మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కోఆర్డినేటర్ నీరడి గంగాశంకర్ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ- జైనథ్

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ దుమాల దేవన్న బిఆర్ఎస్ నాయకులతో కలిసి బాధితులు నారకట్ల నారాయణ, షేక్ ఇక్బాల్‌కు రూ.1,37,000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకి అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జక్కుల అడెల్లు,లస్మన్న, పులివేణి గణేష్, యువనాయకుడు దానిపెల్లి శ్రీకాంత్, కైపెల్లి రూపేష్ పాల్గొన్నారు.

సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహణ

నవతెలంగాణ- ఖానాపూర్

సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీల నిర్వహణ ఈనెల 15, 16, 17 తేదీలలో నిర్వహించబడతాయని ఎంపీడీవో మల్లేష్, ఎంపీపీ మోహిద్ అన్నారు. శనివారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కమిటీలో సభ్యులుగా జెడ్పిటిసి సభ్యులు, తహసీల్దార్, ఎంఈఓ, ఎస్సై, మున్సిపల్ కమిషనర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్, పీఈటీలు మెంబర్లుగా ఉంటారని అన్నారు. ఈ క్రీడా నిర్వహణలో ఐదు రకాల పోటీలు ఉంటాయని అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం 400 మీటర్ల పరుగు పందెం వాలీబాల్, కోకో, కబడ్డీ, పుట్‌బాల్ తదితర క్రీడలు ఉంటాయని 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు వారు అర్హులని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు పంచాయతీ కార్యదర్శుల వద్ద, అర్బన్ అభ్యర్థులు అయితే మున్సిపల్ కమిషనర్ వద్ద ఈనెల 6 నుండి 10 వరకు పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ క్రీడలను పాత ఎల్లాపూర్ పిఈటీ రాము నిర్వహిస్తారని అన్నారు. వివరాల కోసం 9494 697732 నంబర్ కి ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఫేర్ వెల్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలతో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేసిన విద్యార్థులకు జూనియర్‌లు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ అనిత హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందే దిశగా కృషి చేయాలని లక్ష్యాలను నిర్దేశించుకుంటూ వాటికి అనుగుణంగా కష్టపడాలని ప్రిన్సిపల్ సూచించారు. అంతకుముందు పలువురు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థుల కేరింతలు, చప్పట్ల నడుమ ఉత్సాహంగా నృత్యాలు చేశారు.

నేటి నుంచి మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభం

నవతెలంగాణ-దిలావర్‌పూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బన్సపెల్లి ఆధ్వర్యంలో మే 7వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు మండల కేంద్రంలోని విజేత స్కూల్ సమీపంలో మొక్కజొన్న (మక్కలు) కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించబడుతుందని ఎఫ్‌ఏస్సీఎస్ ఛైర్మెన్ పి.వి.రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు దళారుల వద్ద అమ్మకుండా నేరుగా ప్రభుత్వం నిర్ణయించిన 1962 రూపాయల మద్దతు ధరకు మొక్కజొన్న పంట అమ్మి ప్రయోజనం పొందాలని సూచించారు. తేమ శాతం 14 ఉన్న మక్కలు మాత్రమే కొనుగోలు చేయబడుతుందని పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని తాటిపెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఈ నెల 11వ తేదిన గురువారం నిర్వహిస్తున్నట్టు బౌద్ధ సంఘం సిర్పూర్ తాలుకా అధ్యక్షుడు, కౌటాల ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ తెలిపారు. గోడప్రతులను మండలకేంద్రంలోని బౌద్ధ ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురంభీం జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తాలుకా ఉపాధ్యక్షుడు గొర్లపల్లి శంకర్, సలహాదారు దుర్గం మహదేవ్, కౌటాల మండలాధ్యక్షుడు బండూరావు, ఉపాధ్యక్షుడు ఫర్మి ఎమాజీ, రావుల గోమాజీ, గజానన్, కోశాధికారి డోంగ్రె నాయినాథ్, కమిటీ సభ్యులు దుర్గం చరాందాస్, గందం ప్రకాష్, అలోని విలాస్, ఫర్మన్‌కార్ లింగాజీ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

ఆదివారం 07 మే 2023

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-రెబ్బెన

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రమశక్తి అవార్డు అందుకున్న ఖైరిగూడ ఓసీలో సీనియర్ మైనింగ్ సర్దార్‌గా పనిచేస్తున్న గజ్జెల్లి చంద్రశేఖర్‌ను జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో శనివారం బెల్లంపల్లి ఏరియా జీఎం జి దేవేందర్ సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ చంద్రశేఖర్ సేవలను ఆయన కొనియాడారు. అంకితభావంతో పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, ఎస్ఓటు జీఎం కెహెచ్ఎన్ గుప్తా, ఏజీఎం తిరుమలరావు, డీజీఎం సివిల్ సతీష్‌బాబు, డీజీఎం ఎఫ్అండ్ఎం రామారావు, డీజీఎం ఐఈడీ ఉజ్వల్‌కుమార్ బెహర, పర్సనల్ మేనేజర్ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జైనూర్

మద్యం సేవించి తన జీవితాన్ని ఎందుకు నాశనం చేసుకుంటావని కుటుంబసభ్యులు మందలించడంతో ఓ వ్యక్తి శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్టు జైనూర్ ఎస్సై మధూకర్ తెలిపారు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శివ్‌నూర్ గ్రామానికి చెందిన చౌహాన్ మోహన్(40) అనే వ్యక్తి గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. కుటుంబీకులు ఆయనను మద్యం సేవించి తన జీవితాన్ని ఎందుకు నాశనం చేసుకుంటావని గతంలో ఎన్నోసార్లు మందలించిన కూడా మద్యం సేవించడం మానకుండా రోజూ మద్యం సేవించేవాడు. దీంతో ఈ నెల రెండో తేదీన రాత్రి మద్యం సేవించి ఇంటికి రాగా కుటుంబసభ్యులు ఆయనను మందలించారు. దీంతో మూడో తేదీ ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో చేను కోసం తీసుకొచ్చిన గుర్తు తెలియని పురుగుల మందుతాగి అక్కడికక్కడే పడిపోయాడు. ఆయన పడిపోవడంతో కుటుంబసభ్యులు గమనించి జైనూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్స చేయించి ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు రెఫర్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 6వ తేదీ శనివారం ఉదయం మృతిచెందినట్టు తెలిపారు. తండ్రి జాదవ్ గంబీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్టు ఎస్సై తెలిపారు.

నియామక ఉత్తర్వులను త్వరగా ఇవ్వాలి



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో కారుణ్య నియామక ఉత్తర్వులు త్వరగా అందజేయాలని జనరల్ మేనేజర్ పర్సనల్ బసవయ్య అన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం పర్సనల్ అరవింద రావుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాకు సంబంధించిన కారుణ్య నియామకాల ఉత్తర్వులు అందజేత, మెడికల్ కార్డుల సంబంధిత అంశాలు, నూతనంగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగుల నామినేషన్ సంబంధిత అంశాలు, అలాగే సీఎం పీఎఫ్ నామినేషన్ సంబంధిత అంశాల గురించి డీజీఎం పర్సనల్ అరవింద రావును అడిగి తెలుసుకున్నారు. నియామక ఉత్తర్వులను వీలైనంత తొందరగా అందజేయాలని అలాగే పదవి విరమణ పొందిన మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ కార్డుల తదితర అంశములపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, డీవై పీఎంలు రాజేశ్వర రావు, రాజేష్, దేవేందర్‌రెడ్డి, పాలకుర్తి రాజు, సీనియర్ పీఓ కాంతారావు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-రెబ్బెన

ఎంపీడీఓ కార్యాలయంలో స్లాట్ స్లిప్పులో భాగంగా ప్రతి మొదటి, మూడో శనివారం నిర్వహించే మండలాధికారుల సమీక్ష సమావేశాన్ని శనివారం ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్ నిర్వహించారు. నూతన అంగన్‌వాడీ భవనాలకు స్థల పరిశీలన ఏర్పాటు కోసం, తక్కువ పరిమాణం ఉన్న రోజు పిల్లలకు ఇచ్చే గ్రుడ్లను, తక్కువ పరిమాణం ఉన్న గ్రుడ్లను సెంటర్‌కు రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా ఎండాకాలంలో మిషన్ భగీరథ నీరు ప్రతి ఒక గ్రామానికి సరిపడే విధంగా అందించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని, అదేవిధంగా ఈజీఎస్ ద్వారా పనిచేసిన వారికి త్వరగా డబ్బులు వచ్చే విధంగా చూడాలని ఆమె అధికారులకు తెలియజేశారు. కొత్తగా దరఖాస్తు చేసిన జాబ్‌కార్డులు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి కరెంటు సమస్య రాకుండా చూడాలని, గ్రామాల్లో వేలాడుతున్న వైర్లను సరిచేయాలని, ట్రాన్స్‌ఫార్మర్‌లు మరమ్మత్తులు ఉన్నచోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు అమర్చాలని అధికారులకు సూచించారు. ఐకేపీలో మహిళా సంఘాలకు పరిశ్రమలు పెట్టి వారికి రుణాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వేముర్ల సంతోష్, నంబాల సర్పంచ్ చెన్న సోమశేఖర్, పులికుంట సర్పంచ్ పోచమల్లు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ బుచ్చన్న, ఏపీఎం రాజ్‌కుమార్, ఎంపీఓ అమ్జత్ పాషా, ఏఈ సోని, వాటర్‌గ్రిడ్ శ్రీనివాస్, సీడీపీఓ తిరుపతమ్మ పాల్గొన్నారు.

రెండవరోజు పంచాయితీ సిబ్బంది నిరవధిక సమ్మె



నవతెలంగాణ-కాసిపేట

మండలకేంద్రంలో మండల గ్రామపంచాయితీల కారొబార్లు, సిబ్బంది నిరవధిక సమ్మె శనివారం రెండవరోజు కొనసాగింది. పంచాయితీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు సామాజిక చైతన్యవేదిక అధ్యక్షుడు పల్లెమల్లయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం పంచాయితీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి, ఆదుకోవాలని కోరారు. 2011 జనాభా ప్రతిపాదికన కాకుండా ప్రస్తుత జనాభా ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలన్నారు. అర్హులైన వారిని పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఆర్‌సీ నిర్ణయం ప్రకారం రూ.19 వేల వేతనం చెల్లించాలని అన్నారు. జీఓ నెం.60 ప్రకారం పారిశుధ్య సిబ్బందికి రూ.15,600 లు, కారోబర్, బిల్ కలెక్టర్‌లకు, ఇతర స్కిల్డ్ సిబ్బందికి రూ.19,500లు, కంప్యూటర్ ఆపరేటర్లకు, ఇతర టెక్నికల్ సిబ్బందికి రూ.22,700లు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కారోబర్లు, సిబ్బంది సంఘం జిల్లా నాయకులు సిలోజ్ మురళి, దాసరి రాజయ్య పాల్గొన్నారు.

నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని నస్పూర్‌లో నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయం పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ కొనసాగుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి పరిశీలించారు. జిల్లా శాఖల కార్యాలయాల గదులు, సమావేశ మందిరం, దరఖాస్తుదారులు వేచి ఉండేందుకు ఏర్పాటు చేసిన గది, భవన ఆవరణలో చేపట్టిన మొక్కల పెంపకం పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన సమీకృత కలెక్టరేట్ నిర్మాణాలలో భాగంగా జిల్లాలో చేపట్టిన కలెక్టరేట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. భవన సముదాయంలో అన్ని శాఖల కార్యాలయాలతో పాటు దరఖాస్తులు వేచి ఉండే ప్రాంతాలలో మిషన్ భగీరథ పథకం కింద త్రాగునీరు, విద్యుత్ సరఫరా పనుల ఆలస్యంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చే అంతర్గత రహదారి ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని, భవన ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా మొక్కలు నాటి సంరక్షించాలని, గార్డెనింగ్ పనుల నిర్వహణపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయండి

- పంచాయతీ అధికారి సురేష్‌బాబు



నవతెలంగాణ-జైనూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని డివిజన్ పంచాయతీ శాఖ అధికారి సురేష్‌బాబు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, ఎంపీడీఓ ప్రభుదయ, గ్రామ పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శులు, టీఏలు, ఎస్ఏ, మొబలైజర్‌తో కలిసి ప్రభుత్వ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. అందులో భాగంగా జీపీడీపీ, రోఫర్, సీఎం కప్ టోర్నమెంట్, స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా వేసవికాలంలో విద్యార్థులకు ఎంఎస్‌కె వాలంటీర్‌లచే విద్యార్థుల కోసం వేసవిలో ప్రత్యేక శిబిరం ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఇన్‌ఛార్జి గ్రామ పంచాయతీ కార్యదర్శుల నుండి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు కందారె బాలాజీ, మెస్రం రాహుల్, మెస్రం నాగోరావు, కేశవరావు, ఏపీఓ నరేష్, సూపరింటెండెంట్ రామచందర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే దాన్యం విక్రయించాలి



వేమనపల్లిలో...

నవతెలంగాణ-కాగజ్‌నగర్

వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరిదాన్యాన్ని విక్రయించాలని జడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు అన్నారు. శనివారం మండలంలోని ఒడ్డుగూడ, దహెగాం, గిరవెల్లి, చంద్రపెల్లి, కొంచవెల్లి తదితర గ్రామాల్లో సహకార సంఘం చైర్మన్ కోండ్ర తిరుపతిగౌడ్‌తో కలిసి వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు సంతోష్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేష్‌తో పాటు సర్పంచ్‌లు పుప్పాల లక్ష్మి, దందెర అమ్మక్క, కారు రాజన్న, సీఈఓ బక్కయ్య, నాయకులు పాల్గొన్నారు.

వేమనపల్లి : మండల కేంద్రంలో శనివారం స్థానిక సర్పంచ్ కుబిడే మధుకర్ సహకార సంఘం అధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులు దళారుల మాటలు నమ్మి వరి ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో వెలుగులు నిండాయని, రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజని కొనుగోలు చేస్తుందని, రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తోందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వరి ధాన్యం తూకం విషయంలో ఏమైనా అవకతవకలు చేసినట్లయితే రైతులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి రైతు 40 కిలోల కంటే ఎక్కువ తూకం వేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మచ్చ మధుకర్, ఆపరేటర్ ప్రసాద్, కేంద్రము ఇన్‌ఛార్జీలు రవి కుమార్, మహేష్, సురేష్, నాయకులు రమేష్‌రెడ్డి, రోషిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై బీఎస్పీ విధానం మార్చుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎస్సీ వర్గీకరణపై బీఎస్పీ అధినేత మాయావతి తమ విధానాన్ని మార్చుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు డిమాండ్ చేశారు. మండలంలోని జనకాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది మాదిగల చిరకాల ఆకాంక్ష అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వర్గీకరణకు సంబంధించి అన్ని పార్టీలు అనుకూలంగా నివేదిక పంపిస్తే బీఎస్పీ ప్రతికూలంగా నివేదిక పంపించడం దారుణం అన్నారు. దీనితో దేశవ్యాప్తంగా ఎస్సీలు బీఎస్పీకి దూరం కానున్నారని అన్నారు. అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు అనుకూలంగా మద్దతు తెలిపిన పార్టీ ఎస్సీలలో విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపకపోవడం బాధాకరమన్నారు. బీఎస్పీ తన విధానాన్ని మార్చుకొని అనుకూలంగా నివేదిక పంపించాలని సూచించారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో బీఎస్పీ అధినేత మాయావతి తమ వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ రేగుంట మహేష్, శనిగారపు చిన్నక్క, దుర్గం మల్లేష్, భాస్కర్, వేల్పుల విష్ణుమోహన్, గుడిసెల కాశమ్మ, దీపక్ పాల్గొన్నారు.

రాజకీయ మార్పు కోసమే పాదయాత్ర



నవతెలంగాణ-కాగజ్‌నగర్

రాజకీయ మార్పు కోసమే నేటి నుండి సిర్పూరు (టి) నియోజకవర్గంలో పాదయాత్ర చేపడుతున్నట్లు బీజేపీ సిర్పూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పల్లెపల్లెకు పాల్వాయి-గడప గడపకు బీజేపీ' పేరుతో నియోజకవర్గంలోని బెజ్జూరు మండలం తలాయి గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందని, పెంచికల్‌పేట్, కాగజ్‌నగర్, సిర్పూరు, కౌటాల, చింతలమానెపల్లి మండలాలలో నెలన్నర పాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. దహెగాం మండలంలో కూడా తర్వాత పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ అగ్రనేతల సూచనల మేరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందని, పాదయాత్ర ముగింపు దశలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ నియోజకవర్గంలో అరాచకపాలన కొనసాగుతుందని, దీనిని అంతమొందించాలంటే పాదయాత్ర తప్పనిసరని ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాల మేరకే దీనిని చేపట్టినట్లు తెలిపారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఒక్క ఇల్లు రాలేదని, ఉద్యోగం రాలేదని, ఎస్పీఎంలో ఐదు వేల ఉద్యోగాలుంటే అందులో నాలుగు వేల ఉద్యోగాలను స్థానికేతరులకే ఇచ్చి మోసం చేశారని తెలిపారు. ప్రాణహిత ప్రాజెక్టు ఇక్కడి నుండి తరలిపోతుంటే ఏనాడూ నోరు మెదపని ఎమ్మెల్యే, ఇపుడు ఎన్నికలు వస్తున్నాయని అనగానే వార్దా బ్యారేజీ డీపీఆర్ పేరిట కొత్త నాటకానికి తెర తీశాడని ఆరోపించారు. వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజాకోర్టులోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్‌లు సిందం శ్రీనివాస్, ఈర్ల విశ్వేశ్వర్‌రావు, శ్రీరాం గౌడ్ పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది



నవతెలంగాణ-జైనూర్

ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం మండలంలోని దేవ్‌గూడ గ్రామంలో మెస్రం వంశీయుల పెర్సాపేన్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వైశాఖ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. మెస్రం వంశీయుల పెర్సాపేన్ దేవాలయానికి వచ్చే భక్తుల కోసం గతంలో రూ.3 లక్షలు ప్రత్యేక నిధులు కేటాయించి ఆలయం అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలోనే పనులు పూర్తిచేసి ఆలయానికి వచ్చే భక్తుల కోసం మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తాగునీరు, మరుగుదొడ్లు సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మిగతా పనులను త్వరలోనే దిశానిర్దేశం చేసి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని మెస్రం వంశీయులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, సర్పంచ్ సార్జాబాయి, ఆత్రం జాలింషావ్, బీఆర్ఎస్ నాయకులు మెస్రం అంబాజీ, జాదవ్ ధరమ్‌సింగ్, పెర్సాపేన్ కాటోడ మెస్రం మారు, మెస్రం దౌలత్‌రావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి యాజమాన్యం చేసిన ఒప్పందం ప్రకారం, నవంబర్ 2022 ఆర్ఎల్‌సీ వద్ద జరిగిన ఒప్పందం ప్రకారం సింగరేణిలో పనిచేస్తున్న నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీఓ ప్రకారం రూ.450 చెల్లించాలని, అట్టి జీవోను వెంటనే అమలుచేయాలని గోలేటి నర్సరీ కార్మికులు జీఎం కార్యాలయంలో ఎస్ఓటు జీఎం కెహెచ్ఎన్ గుప్తాకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా సీఐటీయూ కాంట్రాక్టు కార్మికుల కార్యదర్శి ఓదెలు మాట్లాడుతూ నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీఓ ప్రకారం కనీస వేతనాలు, బోనస్ ఇవ్వాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఓటు జీఎం వెంటనే అగ్రికల్చర్ జీఓ ప్రకారం వేతనాలు, బోనస్ చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని, నర్సరీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో చిన్నుబాయి, శారద, అనిత, విజయలక్ష్మి, సాలమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

కొనసాగుతున్న విద్యుత్ భద్రత వారోత్సవాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల రక్షణ నిమిత్తం చేపట్టే భద్రత చర్యలకు సంబంధించిన వారోత్సవ కార్యక్రమాలు జిల్లాలో కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం బూరుగుడ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన వారోత్సవాల్లో డివిజనల్ ఇంజనీర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తగు బాధ్యతలు పాటిస్తేనే ప్రమాదాలను నివారణ సాధ్యమవుతుందన్నారు. కార్మికులు భద్రత సూత్రాలు పాటిస్తూ పనిచేయాలని, ఎర్త్ రాళ్ల తప్పనిసరిగా వాడాలని సూచించారు. ఎక్కడైనా కరెంటు వైర్లు తెగిన వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈ రవీందర్, ఎస్ఎల్ఐ విలాస్, ఎల్ఐ శ్రీనివాస్, ఎల్ఎం సురేష్, జేఎల్ఎంలు రాహుల్, రాజేందర్, సతీష్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి కేటీఆర్ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-రెబ్బెన

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్ కోరారు. శనివారం గోలేటి సీహెచ్‌పీలో, ఖైరిగూడ ఓపెన్‌కాస్టుల ఏరియా సింగరేణి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని నంబర్-2 మైదానంలో సభ ఉంటుందని తెలిపారు. అందరు వీలైనంత వరకు సింగరేణి యూనిఫామ్, టోపీలు ధరించి సభకు హాజరుకావాలని కోరారు. ఈ సభలో ముఖ్యంగా బెల్లంపల్లి శాసనసభ్యుడు దుర్గం చిన్నయ్య కృషితో 125 ఏండ్ల చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని, ఏ నాయకుడు చేయలేని పని ఈ ప్రభుత్వం చేసిందన్నారు. సింగరేణి కార్మికులకు, బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ఇండ్ల పట్టాలను కేటీఆర్ చేతులమీదుగా అందజేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంఘం ప్రకాష్‌రావు, ఏరియా అసిస్టెంట్ కార్యదర్శి కుమారస్వామి, ఫిట్ కార్యదర్శులు మెరుగు రమేష్, కందుల తిరుపతి, కార్నాదం వెంకటేశం, ఏరియా నాయకులు సదాశివ్, చంద్రశేఖర్, మారిన వెంకటేశం, భాస్కరచారి, వీరస్వామి, మందనపు రామారావు పాల్గొన్నారు.

రైస్‌మిల్లుకు కొత్త సంచులు.. రైతులకు పాత సంచులు..!

నవతెలంగాణ-హాజీపూర్

రైతుల ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం గన్ని సంచులు సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటికే జిల్లాలో గన్ని సంచులు, లారీల కొరతతో కొనుగోలు మందకొడిగా సాగుతోంది. రైతుల ధాన్యం వర్షానికి కల్లాల్లోనే మొలకెత్తుతోంది. ఇంతటి క్లిష్ట సమయంలో రైతులకు అందాల్సిన గన్ని సంచులు రైస్ మిల్లుల్లో దర్శనం ఇస్తున్నాయి. సమాచారం తెలుసుకున్న రైతులు సబ్బపల్లి గాయత్రి రైస్ మిల్లుకు వెళ్లగా అక్కడ కొత్త సంచులు దించుకొని పాత సంచులు ట్రాక్టర్ల ద్వారా పద్దనపల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రానికి తరలించినట్టు చెబుతున్నారు. ఏదేమైనా ఇంతటి క్లిష్ట సమయంలో రైతులకు అండగా ఉండాల్సిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇలా సంచులనే మాయం చేస్తే ఎలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-బోథ్



మండలంలోని పిప్పల్‌దరి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బండారి ముత్యంరెడ్డి అన్నయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, జెడ్పీటీసీలు అనిల్ జాదవ్, సంధ్యారాణి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ప్రశాంత్, బండారు శ్రీధర్‌రెడ్డి, విజయ్, రాజేశ్వర్, మహిపాల్, రోహిదాస్, సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

మునిరాం కారోబారి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-నార్నూర్



మునిరాం కారోబారిగా తాడిహత్నూర్ గ్రామానికి అందించిన సేవలు మరువలేనివని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం తాడిహత్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, దుర్గం ట్రస్ట్ చైర్మెన్ దుర్గం శేఖర్, స్థానిక సర్పంచ్ మధుకర్ రాథోడ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయక్ కారోబారిలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

- 9వ రోజు శ్రమదానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం 9వరోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డీపీఓ కార్యాలయం ఎదుట, కలెక్టరేట్ ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చీపుర్లు పట్టుకొని ఊడ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది రోజులైనా తమ సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేండ్లు పూర్తయినా ఉద్యోగ భద్రత విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, గత్యంతర లేక సమ్మెబాట పట్టామని వివరించారు. ప్రభుత్వం మీద కోపంతోనే తాము ఈ సమ్మె చేపడుతాలేమని, తమ సమస్యలు పరిష్కారం కావడానికి సమ్మెకు దిగినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. శనివారం మండలంలోని బాదనకుర్తి, చింతలపేట్ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాదిహామీ కూలీలను కలిసి మాట్లాడారు. పేద కూలీల బాధలను తెలుసుకొని గతంలో కాంగ్రెస్ పార్టీ ఉపాది హామీ చట్టాన్ని ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. రైతులకు మొట్టమొదట ఉచిత కరెంట్ ను అమలు చేసిందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, పార్టీ నాయకులు నిమ్మల రమేష్, చిన్నం సత్యం, షబ్బీర్ పాషా, తోట సత్యం, సలీంఖాన్ పాల్గొన్నారు.

సీఎం కప్ ఆటల పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్నూర్

సీఎం కప్ ఆటల పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని గాదిగూడ, నార్నూర్ ఎంపీడీఓ మోతీరాం, కావల రమేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయిలో ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించబడే సీఎం కప్ ఆటల పోటీలను 15నుండి 36 ఎండ్ల వయస్సు గల యువతీ, యువకులు ఆటల పోటీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలాల వారీగా నిర్ణయించిన తేదీలో యువతీ, యువకులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రన్నింగ్, ఫుట్ బాల్ వంటి ఆటలు సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోని ఆసక్తి కలిగిన వారు తమ పేర్లలను 13వ తేదీ లోగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. యువతీ, యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి




నవతెలంగాణ-భైంసా

కుభీర్ మండలంలోని పల్సి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీంతో శనివారం పల్సి గ్రామానికి చెందిన విలాస్ అనే యువకుడు గ్రామంలో చదువుకునే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహించడంతో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు చదువులతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. దీంతో ప్రతి రోజు విద్యార్థులకు ఎదో ఒక్క అల్పాహారం అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. దీంతో మంచి చదువులు చదివి గ్రామానికి తల్లిదండ్రులు పేరు తీసుకురావాలని అన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఖానాపూర్



తర్లపాడ్ సర్పంచ్ గోదావరి పెద్ది నర్సయ్య కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే రేఖా నాయక్ వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. పెద్ద నర్సయ్య చిన్న నాన్న ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మోహిద్, పుప్పాల శంకర్ స్థానిక నాయకులు ఉన్నారు.

నేటి నుంచి వీఓఏల సమ్మె మరింత ఉధృతం

- సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

వీఓఏల న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని నేపథ్యంలో సమ్మెను ఆదివారం నుంచి మరింత ఉధృతం చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానించినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన వీఓఏల రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లా పక్షాన వీఓఏల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా ఐకేపీ, వీఓఏలు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, సెర్ప్ నుండి ఐడి కార్డులు, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె బాట పట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్యమే వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. అందుకే నేటి నుంచి సమ్మెను మరింత ఉధృతం చేయాలని ఐకేపీ వీఓఏలందరూ సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వీఓఏలతో చర్చలు జరిపి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని అందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీఓఏ జిల్లా అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి దత్తు, గౌరవ అధ్యక్షులు తాజుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, పాల్గొన్నారు.

బాసర : ముథోల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 18వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వీఓఏలు సమ్మె శిబిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు ర్యాలీగా వెళ్లి డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమిళ రాజు, కార్యదర్శి కేర్బ, కోశాధికారి బద్దం శ్రీలత, సలహాదారులు ముత్తవ్వ, దేవేందర్, సునంద, సభ్యులు మమత, అర్జున్, సవిత, రాధ, సరిత, రాజు, శోభ, రామ పాల్గొన్నారు.

నీటిపారుదల ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలి



నవతెలంగాణ-నిర్మల్

నీటిపారుదల ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా చేపట్టిన ప్యాకేజీ 27, 28 పనులతో పాటు భూసేకరణ, నష్టపరిహారం, ఇతర పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ 27, 28, సదర్‌మాట్ బ్యారేజీ, చెక్ డ్యామ్ నిర్మాణాలు, చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, సుందరీకరణ పనులపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్యాకేజీ-27 ద్వారా సాధ్యమైనంత త్వరగా చెరువులకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్యాకేజీ-28లో కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో పాత టెండర్లను ఇప్పటికే రద్దు చేశామని, కొత్తగా టెండర్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ 27, 28 పనులు పూర్తయితే లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతుందని తెలిపారు. సదర్‌మాట్ బ్యారేజ్ గేట్ల బిగింపు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, జూన్ నెలఖారు వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. అంతేకాకుండా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, సుందరీకరణ, చెరువు కట్టల పటిష్ఠం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం అయ్యేలా చూడాలని అన్నారు. సుందరీకరణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవటమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కజొన్నను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలి

- ఎమ్మెల్యే ఆజ్మీర రేఖానాయక్

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

రైతులు పండించిన మొక్కజొన్నలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే రేఖానాయక్ సూచించారు. శనివారం ఖానాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. రైతులు తాము పండించిన మొక్కజొన్నలను దళారులకు అమ్మి మోసపోకుండా కేంద్రాల్లో విక్రయించుకొని ప్రభుత్వ మద్దతు ధర రూ.1962 పొందాలని తెలిపారు. మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజేందర్, వైస్ ఎంపీపీ వాల్ సింగ్, సీఈఓ



భూమి ఆశన్న, నాయకులు కామోజీ శ్రీనివాస్, రామునాయక్, పుప్పాల శంకర్, కదారి గోపాల్, మందపెల్లి శంకర్, గాజుల గంగన్న పాల్గొన్నారు.

కుభీర్ వాసికి ఇండియన్ రైల్వేలో చోటు



నవతెలంగాణ-భైంసా

మండలంలోని గోడపూర్ గ్రామానికి చెందిన మోరే శోభబాయి గణేష్ పటేల్ దంపతుల కుమారుడైన మోరే దయానంద్ పటేల్‌కి ఇండియన్ రైల్వేలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌గా ఉద్యోగం సాధించడంతో శనివారం మండల కోఆప్షన్ సభ్యుడు దత్తుహరి పటేల్ గ్రామస్తుల సమక్షంలో యువకుడికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యుడు మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా గ్రామంలోని యువకులు పట్టుదలతో చదివితే మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ్ పటేల్, ఎస్‌కె హైమద్, గంగాధర్ పటేల్, రవి, ఆనందరావు పటేల్, సంతోష్, దత్తు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో బీజేపీ మైనార్టీ నాయకుని చేరిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాసీం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు గులాబి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఆయన బీజేపీ పార్టీలో తనకు సరైన గుర్తింపు లభించలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే జోగు రామన్న చేస్తున్న అభివృద్ధిని చూసే తాను బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ ఎంపీపీ మర్సెట్టి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు నల్ల రాజేశ్వర్, వెంకట్ రెడ్డి, మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-బోథ్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో సమ్మర్ కోచింగ్ సెంటర్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మహిళలు చదువులలో రాణించి, మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రుక్మ మాన్ సింగ్, వైస్ చైర్మెన్ సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, నాయకులు రమణగౌడ్, పోశెట్టి పాల్గొన్నారు.

దోషులకు ఉరిశిక్ష విధించే వరకు పోరాడుతాం

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

మండలంలోని గోసంపల్లి గ్రామానికి చెందిన టేకు సమత కేసులో దోషులకు కోర్టు ఉరిశిక్ష విధించే వరకు పోరాడుతామని బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గగనం వెంకటస్వామి అన్నారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 24 నవంబర్ 2019వ సంవత్సరంలో చిక్కు, వెంట్రుకలకు బుగ్గలు విక్రయించేందుకు పొట్టకూటి కోసం వెళ్లిన టేకు సమతను అగంతకులు అత్యాచారం చేసి హతమార్చిన ఘటనలో జిల్లా కోర్టు ఉరిశిక్ష విధించిందని అన్నారు. వారు ఉన్నత కోర్టుకు అప్పీలు చేసుకోగా అక్కడ యావజ్జీవ కారగారా శిక్ష విధించిందని, దోషులకు కోర్టు ఉరిశిక్ష విధించే వరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయన వెంట ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు టేకు ప్రకాష్, హనుమంతులతో పాటు సమత భర్త, కుమారులు పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- కడెం

కడెం మండల పర్యటనలో భాగంగా లింగాపూర్, చిట్యాల, నర్సింగాపూర్ కొండుకురు గ్రామాలలో ఎమ్మెల్యే రేఖానాయక్ పర్యటించారు. వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి రైతుకు అండగా ఉంటున్నారని రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడెం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డి, జడ్పీకో ఆప్షన్ మెంబర్ ఎండి రఫిక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ శైలజ రమేష్, మాజీ ఎంపీపీ రాజేశ్వర్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎండి హసీబ్, పలు గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొడసం వంశీయుల పెర్సాపేన్ పూజలు

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని బాబేఝరి, చిత్తగూడ గ్రామంలో శనివారం ఆదివాసులు ఆరాధ్య దైవమైన పెద్దదేవునిగా కొలిచే పెర్సాపేన్ దేవునికి తొడసం వంశస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు పశువులు తమ కుటుంబ జాతి సుభిక్షంగా ఉండాలనే భావనతో ప్రత్యేకంగా ప్రతి ఏడాది వైశాఖ మాసంలో పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెస్రం రూపదేవ్ పటేల్, తొడసం వంశస్థులు కఠోడా తొడసం బాపురావ్, తొడసం తెలంగ్‌రావ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, పండు పటేల్, కఠోడా ఆనంద్ రావ్, తొడసం గంగారాం పటేల్ ఉన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-బాసర

ముథోల్ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం) నిర్మల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన కుమార్, జిల్లా కమిటీ సభ్యులు డాకూర్ తిరుపతి శనివారం పరిశీలించారు. ప్రభుత్వం ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలను తెరవడంతో ఇప్పటికే రైతాంగం 70శాతం రైతులు మొక్కజొన్నను విక్రయించారని అన్నారు. సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంటే, రైతులు నష్టపోయేవారు కాదని అన్నారు. ఈ అకాల వర్షాలతో మరి కొంత మంది రైతులు మొక్కజొన్న తడిసిపోయి నష్టపోయారని అన్నారు. తడిసిన మొక్కజొన్నను కూడా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గైని మురళీమోహన్ ఉన్నారు.

అద్భుతం అపూర్వ సమ్మేళనం నాలుగు దశాబ్దాల అపూర్వ కలయిక

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల1978 నుండి 2023 వరకు ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు నాలుగు దశాబ్దాల అపూర్వ కలయిక ఘనంగా జరిగింది. ఈ అపూర్వ సమ్మేళనం శనివారం ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ మిత్రులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్య నేర్పిన అప్పటి తమ గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి, వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల నారాయణ వల్గొట్ కిషన్, కారింగుల వెంకటేశ్వర్లు, రాజశేఖర్, పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

వంటషెడ్‌ను ప్రారంభించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ గ్రామంలో గుట్ట మీద వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి కొత్తగా రూ.5 లక్షలతో నిర్మించిన వంటషెడ్‌ను శనివారం జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.3లక్షలు, ఎంపీపీ నిధుల నుండి రూ.2లక్షలు మొత్తం రూ.5 లక్షలతో వంటశాల షేడ్‌ను నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రానున్న కాలంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రతి శనివారం భక్తులు పెరగడంతో వారి సౌకర్యార్థం మరిన్ని నిధులు కేటాయిస్తానని అన్నారు. వాకింగ్ టీం సభ్యులు రూ.లక్ష విలువ గల వచ్చి పోయే భక్తులకు చల్లటి నీరు తాగేందుకు ఫిల్టర్ వాటర్ యంత్రాన్ని దేవాలయానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబాన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, వాకింగ్ టీం సభ్యులు మేకల మల్లన్న, కృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గ్రామస్తులు గంగారాం, మోహన్, దివాకర్, వెంకట్‌రెడ్డి, మహేందర్, దేవిదాస్, సంతోష్, భరంపూర్ గ్రామస్తులు ప్రతాప్, బర్కం మల్లేష్, మాజీ ఎంపీటీసీ ఆశన్న, పోతారెడ్డి, మార్నింగ్ వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-లక్ష్మణచాంద



మండలకేంద్రంలో శనివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరకు రైతులు తమ ధాన్యన్ని అమ్ముకొని ఆర్థికంగా నీలదొక్కుకొవాలని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉల్వాజీ హైమావతి రాజ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాతం గంగారాం, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధితునికి పరామర్శ...

పొట్టపెల్లి (కె) గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు, డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన పోతుగంటి సాయన్న గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి బాధితున్ని పరామర్శించారు. జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, స్థానిక సర్పంచ్ ఉల్వాజీ హైమావతి రాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాతం గంగారాం ఉన్నారు.